సకల జనుల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం
- మిషన్ భగీరథ రాష్ట్ర వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేశ్
- జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా చంద్రధనలో ప్రచారం



ముర్తూజపల్లిలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తలకొండపల్లి, అక్టోబర్ 27 : సకల జనుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. తలకొండపల్లి మండలంలోని చంద్రధన ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. పందేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని సూచించారు. ఇంటింటా ఏదో ఒక పథకంతో ప్రజలు లబ్ధి పొందారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లతోపాటు దేశంలో 450కి పైగా పథకాలను అమలు చేస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ఎస్సేనని, అందుకే ప్రజలందరూ బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని, ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను గెలిపించి కల్వకుర్తిపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నిర్మల, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రహమాన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహ, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు గోపాల్‌నాయక్, చంద్రయ్య, లక్ష్మణ్‌నాయక్, నాయకులు గంజి శ్రీనివాసులు, రాములు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జంగయ్యగౌడ్, రాఘవేందర్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, శేఖర్, మల్లేశ్, శ్యాంసుందర్‌రెడ్డి, జహంగీర్, బక్కి వెంకటేశ్, నర్సింహ, రాము, ఆంజనేయులు, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మరు

కడ్తాల్, అక్టోబర్ 27 : కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకటిస్తున్న మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్మాస్‌పల్లి, మైసిగండి, గాన్గుమార్ల తండా గ్రామ పంచాయతీల్లో, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 161, 162, 163, 164 బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి కల్వకుర్తిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను అమలు చేసిందని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రతి ఓటరుని కలిసి ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని, సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలెవ్వరూ నమ్మే స్థితిలో లేరన్నారు. పేదల వ్యతిరేక పార్టీలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని, రాష్ట్ర ప్రజలను కన్నబిడ్డలుగా చూసుకునే సీఎం కేసీఆర్‌కి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్ తులసీరాంనాయక్, ఉప సర్పంచులు శారద, పాండునాయక్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, పీఏసీసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ ఎంపీటీసీ సక్రి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు రవి నాయక్, మహేశ్‌యాదవ్, పాండు, వార్డు సభ్యులు రాజేశ్‌గౌడ్, పత్యానాయక్, శంకర్, నాయకులు హర్యానాయక్, పంత్యా, సోమ్లా, శంకర్, శ్రీరాములుగౌడ్, అమ్రు, రామస్వామిగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, మూరా, గోపాల్, కృష్ణయ్యయాదవ్, మహేశ్, రమేశ్, బ్రహ్మ, శంకర్, చంద్రు, గిరి, సక్రు, శ్రీను, ప్రశాంత్, రాజు, విష్ణు, రామకృష్ణ పాల్గొన్నారు.

జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

ఆమనగల్లు, అక్టోబర్ 27 : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మున్సిపాలిటీలోని ముర్తుజపల్లి, చంద్రాయన్‌పల్లితండాలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మొదటగా ముర్తుజపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యూనిపెస్టో తెలియజేస్తూ ఓట్లును అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మూడో సారి కేసీఆర్ సీఎం కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయలన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్‌దే అన్నారు. స్వరాష్ట్రంలో పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల విద్యుత్ ,సాగు, తాగు నీటితో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, ముర్తుజపల్లి కౌన్సిలర్ విక్రం, బీఆర్ఎస్ నాయకులు వీరయ్య, జహంగీర్, సతీశ్, వడ్డే మోని శివ, హనీఫ్, అఫ్సర్, తోట కృష్ణ, కంబాలపల్లి అల్లాజీ, మైసయ్య, వెంకటయ్య, సైదులు, గణేశ్, యాదయ్య, రాములు, ఆనంద్, మహేశ్, కార్తిక్, శేఖర్, కృష్ణ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అడ్డుకోవడం సరికాదు

- కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారు
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, అక్టోబర్ 27 : తెలంగాణ ప్రభుత్వం రైతులు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అడ్డుకోవడం సరికాదని, పథకాలు అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఉన్నారని గ్రహించి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావుఠాక్రే రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వేయకుండా నిలుపుదల చేయాలని లేఖ రాయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలపై ప్రేమలేదని ఎప్పుడు ఏదో రకంగా అడ్డంకులు సృష్టిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారానికి వస్తున్న నాయకులను అడుగడునా అడ్డుకొని నీలదీయాలని ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే, అభివృద్ధి చేసేది మనమేనని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలంటే ప్రజలు కేసీఆర్‌ను మరోమారు దీవించలన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ దీవించి పంపిన జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దాని కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, వంకేశ్వరం భీమయ్య, జహంగీర్, కాలే విక్రమ్, పులికంటి మైసయ్య, కొమ్ము వెంకటయ్య, పురుషోత్తం నాయకులు జంతుక కిరణ్, చలిచీమల సతీష్, శివ కుమార్, హనీఫ్, అబ్బు, అఫ్సర్, రాములు, సైదులు, కాలే కార్తిక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

వెల్దండ, అక్టోబర్ 27 : మండలంలోని బైరాపూర్‌లో మైసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధ పడుతున్న సైదమ్మను ఎమ్మెల్యే పరామర్శించారు. తిమ్మినోనిపల్లికి చెందిన మల్లయ్య అనే వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడి దవాఖానలో చికిత్స పొందుతుండగా బీఆర్ఎస్ నాయకుడు గండికోట రాజు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బైరాపూర్ సర్పంచ్ కుమార్, ఉపసర్పంచ్ రమేశ్‌గౌడ్, యాదయ్య, శివ, రాము తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నేడు మైసిగండి ఆలయం మూసివేత

కడ్తాల్ :జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మతల్లి ఆలయాన్ని శనివారం మూసి వేయనున్నట్లు ఆలయ ఈవో స్నేహలత తెలిపారు. చంద్ర గ్రహణం సందర్భంగా శనివారం ఉద యం 11 గంటలకు మూసి వేసి, తిరిగి ఆదివారం ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం 8 గంటలకు ఆలయాన్ని తెరుస్తామని పేర్కొన్నారు. చంద్రగ్రహణం సందర్భంగా ఆలయంలో ఎలాంటి పూజలు జరగవన్నారు.

పేదల ఆరోగ్యానికి భద్రత సీఎంఆర్ఎఫ్

కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 27 : పేదల ఆరోగ్యానికి భద్రతను కల్పిస్తూ సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్‌తో ప్రజల్లో ధైర్యాన్ని నింపుతున్నారని కల్వకుర్తి మండల కోఆప్షన్ సభ్యుడు రుక్ముద్దీన్, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని తర్నికల్‌కి చెందిన బీ సుమకు రూ.47,500, ఖాజాభానుకు రూ.15,000 సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు కాగా వాటికి సంబంధించిన చెక్కులను శుక్రవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్‌గౌడ్, దేవయ్య, చంద్రయ్య, వెంకటరత్నం, నర్సింహ, పరశురాములు, రుక్కులు, మౌలాన్, రెబల్, బాలమల్లయ్య తదితరులు ఉన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

తలకొండపల్లి, అక్టోబర్27: రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి పీఏసీసీఎస్ సీఈవో ప్రతాప్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని పడకల్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలకొండపల్లి మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రతి ఏడాది రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2,090 మద్దతు ధర చెల్లిస్తుందని వివరించారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పీఏసీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేయొద్దు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 27 : మైనార్టీ తీరకముందే బాలికలకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వారికి స్వేచ్ఛను కల్పించి వారు ఉన్నత చదువులు పూర్తి చేసి తమ కాళ్లపైన తాము నిలబడినప్పుడే వివాహాలు చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో వెంకటమ్మ సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని వడ్డెరబస్తీలోని అంగన్‌వాడీ కేంద్రంలో కాలనీకి చెందిన యువతులు, మహిళలతో బేటీ పడావో.. బేటీ బచావో కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ మేజర్‌గా మారిన యువతులకు మాత్రమే వివాహం చేయాలని మైనర్‌గా వయసులో వివాహం చేస్తే ఇరువురి తల్లితండ్రులకు కఠిన శిక్షలు అమలు చేస్తారని చెప్పారు. నేటి సమాజంలో ఆడపిల్లలు చాలా ఉన్నత చదువులు చదివి సైంటిస్ట్‌లుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా గుర్తింపు సాధిస్తున్నారని వారికి ఉన్నత చదువులు చదివేందుకు స్వేచ్ఛ కల్పించాలని కోరారు. అనంతరం బేటీ పడావో... బేటి బచావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా హబ్ టీం మెంబర్ రేణుక, చైల్డ్ హెల్ప్‌లైన్ మెంబర్ మల్లీశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు తదితరులు ఉన్నారు.

సీఐకి సన్మానం

కడ్తాల్, అక్టోబర్ 27 : నూతన సీఐగా నియమితులైన శివ ప్రసాద్‌ని శుక్రవారం మండల వర్తక సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా శివప్రసాద్ తోపాటు ఎస్సై హరిశంకర్‌గౌడ్‌ని వారు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలకేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నియమాలను విధిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు మహ్మద్ అసిఫ్‌అలీ, గౌరవాధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్, సభ్యుడు ఎల్ఎన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్వీ షరీఫ్ వేడుకలు

ఆమనగల్లు, అక్టోబర్ 27 : ఆమనగల్లు పట్టణంలోని గౌస్ మైనుద్దీన్ నివాసం వద్ద శుక్రవారం గ్యార్వీ షరీఫ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కొత్తకోట మత గురువులు హజ్రత్ పీర్ ముర్షాద్, అబీద్ హుస్సేన్ సాహెబ్ ఖాద్రి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మహబూబ్ సుభానీ దర్గా వద్ద గ్యార్వీ జెండా ఎగరవేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గౌస్ మైనుద్దీన్, ఖాదర్ ఖాద్రి, మహ్మద్ మాసూం, సయ్యద్ ఖలీల్, ఖలీల్, అలీం, ఖాదర్, అలీబేగ్, జబ్బార్, కరీం, రవూఫ్, జహంగీర్, హఫీజ్, నాజర్, రఫీ పాల్గొన్నారు.